"మధురమైన పిల్లలూ - సంగమయుగములో మీకు తండ్రి ద్వారా మంచి బుద్ధి మరియు శ్రేష్ఠ మతము లభిస్తుంది, దీని ద్వారా మీరు బ్రాహ్మణుల నుండి దేవతలుగా తయారవుతారు"

ప్రశ్న:- పిల్లలైన మీరు ఏ నషాలో ఉన్నట్లయితే నడవడిక చాలా రాయల్‌గా తయారవుతుంది?

జవాబు:- మీకు జ్ఞానం యొక్క నషా ఎక్కి ఉండాలి. ఓహో! మేము భగవంతుని సమ్ముఖంలో కూర్చుని ఉన్నాము. మేము ఇక్కడి నుండి వెళ్ళి విశ్వానికి యజమానులుగా, కిరీటధారీ రాకుమారులుగా అవుతాము. ఇటువంటి నషా ఉన్నప్పుడు నడవడిక స్వతహాగా రాయల్‌గా తయారవుతుంది, నోటి నుండి చాలా మధురమైన మాటలు వెలువడతాయి, పరస్పరంలో చాలా ప్రేమ ఉంటుంది.

పాట:- సభలో జ్యోతి వెలిగింది...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. వాణి ద్వారా ఏదైతే వింటారో, దానిపై మంథనము చేయాలి. పురుషోత్తములుగా అవుతున్నారు, అందుకే నడవడికను చాలా రాయల్‌గా తయారుచేసుకోవాలి. నోటి నుండి ఎప్పుడూ రాళ్ళు వెలువడకూడదు.
2. అనేకులను తమ సమానముగా తయారుచేసే బాధ్యతను మీదిగా భావించి సేవలో తత్పరులై ఉండాలి. ఎలాంటి ఛీ-ఛీ అశుద్ధమైన పనులు చేసి డిస్సర్వీస్ చేయకూడదు.

వరదానము:- అతీంద్రియ సుఖమయ స్థితి ద్వారా అనేక ఆత్మలను ఆహ్వానించే విశ్వ కళ్యాణకారీ భవ

ఎంతగా లాస్ట్ కర్మాతీత స్థితి సమీపముగా వస్తూ ఉంటుందో, అంతగా శబ్దానికి అతీతమైన శాంతి స్వరూప స్థితి ఎక్కువ ప్రియమనిపిస్తుంది - ఈ స్థితిలో సదా అతీంద్రియ సుఖము యొక్క అనుభూతి కలుగుతుంది మరియు ఈ అతీంద్రియ సుఖమయ స్థితి ద్వారానే అనేక ఆత్మలను సహజంగా ఆహ్వానించగలరు. ఈ శక్తిశాలి స్థితియే విశ్వ కళ్యాణకారీ స్థితి. ఈ స్థితి ద్వారా ఎంత దూరంగా ఉన్న ఆత్మకైనా సరే సందేశాన్ని చేర్చగలరు.

స్లోగన్:- ప్రతి ఒక్కరి విశేషతను స్మృతిలో ఉంచుకుని విశ్వాసపాత్రులుగా అయినట్లయితే సంగఠన ఏకమతమవుతుంది.

<u>అవ్యక్త ప్రేరణలు</u>

<u>బ్రహ్మాబాబా సమానముగా సంపన్న మరియు సంపూర్ణ స్థితిని అనుభవము చేయండి</u>

బ్రహ్మాబాబా గురించి అందరి నోటి నుండి ఒకటే మాట వెలువడుతుంది - "మేరా బాబా" (నా బాబా). అలాగే శ్రేష్ఠ ఆత్మలైన మీలోని ప్రతి ఒక్కరి పట్ల ఇదే భావన ఉండాలి, అనుభూతి ఉండాలి. మీలోని ప్రతి ఒక్కరి నుండి "వీరు నా వారు" అన్న అనుభూతి కలగాలి. మిమ్మల్ని "వీరు నా శుభచింతకులు, సహయోగీ సేవా సహచరులు" అని ప్రతి ఒక్కరూ భావించాలి. దీనినే బాబా సమానము అని అంటారు. ఇదే సంపన్న మరియు సంపూర్ణ కర్మాతీత స్టేజ్.

"మధురమైన పిల్లలూ - జ్ఞాన ధనాన్ని దానము చేయడానికి
విచార సాగర మంథనము చేయండి,
దానము చేయాలనే అభిరుచి పెట్టుకున్నట్లయితే మంథనము నడుస్తూ ఉంటుంది"

ప్రశ్న:- జ్ఞాన మార్గంలో సదా స్వయాన్ని ఆరోగ్యంగా ఉంచుకునేందుకు సాధనమేమిటి?

జవాబు:- సదా స్వయాన్ని ఆరోగ్యంగా ఉంచుకునేందుకు బాబా ద్వారా ఏదైతే జ్ఞానమనే గడ్డి (మురళి) లభిస్తుందో, దానిని తిని, తర్వాత నెమరువేయాలి అనగా మంథనము చేయాలి. ఏ పిల్లలకైతే మంథనము చేసే అనగా జీర్ణము చేసుకునే అలవాటు ఉందో, వారు అనారోగ్యము పాలవ్వరు. ఎవరిలోనైతే వికారాల వ్యాధి ఉండదో, వారే సదా ఆరోగ్యవంతులు.

పాట:- నీవు ప్రేమ సాగరుడవు...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. తండ్రి ఏవైతే మంచి-మంచి విషయాలను వినిపిస్తారో, వాటిపై విచార సాగర మంథనము చేసి అనేకుల కళ్యాణకారిగా అవ్వాలి. తప్పుడు మాటలను ఒక చెవితో విని మరొక చెవితో వదిలేయాలి.
2. ఏదైనా ఆసురీ స్వభావముంటే, దానిని వదిలేయాలి. తండ్రి జ్ఞానమనే గడ్డిని ఏదైతే తినిపిస్తారో, దానిని నెమరువేస్తూ ఉండాలి.

వరదానము:- సర్వ ఖజానాలను విశ్వ కళ్యాణము కోసం ఉపయోగించే సిద్ధి స్వరూప భవ

మీరు మీ హద్దు ప్రవృత్తులలో, మీ హద్దు స్వభావ-సంస్కారాల ప్రవృత్తిలో చాలా సమయాన్ని వెచ్చిస్తారు, కానీ మీ-మీ ప్రవృత్తుల నుండి అతీతంగా అనగా ఉపరామంగా ఉండండి మరియు ప్రతి సంకల్పం, మాట, కర్మ మరియు సంబంధ-సంపర్కాలలో బ్యాలెన్స్ ఉంచండి, అప్పుడు సర్వ ఖజానాల ఎకానమీ ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందేవారిగా అవుతారు. ఇప్పుడు సమయం రూపీ ఖజానా, శక్తి యొక్క ఖజానా మరియు స్థూల ఖజానాలలో తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందేవారిగా అవ్వండి, వీటిని స్వయం కోసం కాకుండా విశ్వ కళ్యాణం కోసం ఉపయోగించండి, అప్పుడు సిద్ధి స్వరూపులుగా అయిపోతారు.

స్లోగన్:- ఒక్కరి లగనములో సదా నిమగ్నమై ఉన్నట్లయితే నిర్విఘ్నులుగా అయిపోతారు.

అవ్యక్త ప్రేరణలు

బ్రహ్మాబాబా సమానముగా సంపన్న మరియు సంపూర్ణ స్థితిని అనుభవము చేయండి

ఇప్పుడు సేవా బంధనములోకి మరియు కర్మ బంధనములోకి కూడా రాకండి. మా స్థానము, మా సేవ, మా విద్యార్థులు, మా సహయోగీ ఆత్మలు - ఇలా అనుకోవటము కూడా సేవలోని కర్మ బంధనాలే. ఈ కర్మ బంధనాల నుండి అతీతముగా అనగా కర్మాతీతముగా ఉండాలి. ఎలా అయితే బ్రహ్మాబాబా సదా అతీతము మరియు ప్రియము యొక్క బ్యాలెన్స్‌ను పెట్టుకున్నారో, అందరికీ 'నా వారు' అన్న అనుభూతిని చేయిస్తూ కూడా ప్రతి ఒక్కరి సంబంధాన్ని ఆ ఒక్కరితోనే (నిరాకార బాబాతోనే) జోడింపజేసారో, అలా పిల్లలైన మీరు కూడా అందరికీ 'నా వారు' అన్న అనుభూతిని కలిగిస్తూ, ఆత్మలను సమీప ఆశ్రయ స్థానాలకు చేర్చేవారిగా అవ్వండి, అప్పుడు బాబా సమానులు అని అంటారు.

"మధురమైన పిల్లలూ - శివబాబాకు చెందినవారిగా అయి ఎటువంటి పొరపాట్లు చేయకండి, పొరపాట్లు చేసినట్లయితే తండ్రి పేరును అప్రతిష్ఠపాలు చేస్తారు"

ప్రశ్న:- అందరికంటే పెద్ద ప్రవృత్తి ఎవరిది మరియు ఎలా?

జవాబు:- శివబాబాది అందరికంటే పెద్ద ప్రవృత్తి. భక్తిలో అందరూ త్వమేవ మాతాశ్చ పితా... (నీవే తల్లివి, తండ్రివి...) అని అంటూ పిలుస్తారు అంటే వారు ప్రవృత్తి మార్గానికి చెందినవారు అయినట్లు కదా. కానీ ఎప్పటివరకైతే వారు సాకారములోకి రారో, అప్పటివరకు వారికి ఎటువంటి ప్రవృత్తి ఉండదు ఎందుకంటే పైనైతే ఆత్మలు తండ్రితో పాటు నిరాకారీ రూపములో ఉంటాయి. సాకారములోకి వచ్చి వీరిలో ప్రవేశించినప్పుడు వారికి అందరికంటే పెద్ద ప్రవృత్తి ఉంటుంది.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఈ కళ్యాణకారీ యుగములో ప్రతి విషయములోనూ కళ్యాణముందని, మనకు అకళ్యాణము జరగదని సదా స్మృతి ఉండాలి. ప్రతి విషయములోనూ కళ్యాణముందని భావిస్తూ సదా నిశ్చింతగా ఉండాలి.
2. సదా గులాబీగా అయ్యేందుకు చదువు పట్ల పూర్తి అటెన్షన్ పెట్టాలి. చదువులో నిర్లక్ష్యము చేయకూడదు. జిల్లేడు పుష్పముగా అవ్వకూడదు.

వరదానము:- అమృతవేళ మహత్వాన్ని అర్థం చేసుకుని ఆ సమయాన్ని యథార్థ రీతిలో ఉపయోగించుకునే సదా శక్తి సంపన్న భవ

స్వయాన్ని శక్తి సంపన్నముగా తయారుచేసుకునేందుకు రోజూ అమృతవేళ తనువుతో మరియు మనసుతో విహరించండి. ఎలాగైతే అమృతవేళలో సమయము యొక్క సహయోగముంటుందో, అలాగే బుద్ధి యొక్క సతోప్రధాన స్థితి యొక్క సహయోగము కూడా ఉంటుంది. కావున అటువంటి వరదానీ సమయములో మనసు యొక్క స్థితి కూడా అన్నింటికన్నా శక్తిశాలి స్థితిలో ఉండాలి. శక్తిశాలి స్థితి అంటే తండ్రి సమానమైన బీజరూప స్థితి. సాధారణ స్థితిలోనైతే కర్మలు చేస్తూ కూడా ఉండగలరు కానీ వరదానీ సమయాన్ని యథార్థ రీతిలో ఉపయోగించుకున్నట్లయితే బలహీనతలు సమాప్తమైపోతాయి.

స్లోగన్:- తమ శక్తుల ఖజానాతో శక్తిహీనులుగా, పరవశులుగా ఉన్న ఆత్మలను శక్తిశాలిగా చేయండి.

<u>అవ్యక్త ప్రేరణలు</u>

<u>బ్రహ్మాబాబా సమానముగా సంపన్న మరియు సంపూర్ణ స్థితిని అనుభవము చేయండి</u>

ఎలా అయితే బ్రహ్మాబాబా సదా శబ్దము నుండి అతీతముగా ఉంటూ తమ శ్రేష్ఠ స్థితిలో స్థితులై ఉండే అభ్యాసము చేస్తూ ఉండేవారో, దాని వలన వారు సర్వ వ్యక్త ఆకర్షణల నుండి దూరముగా, శక్తిశాలిగా, అతీతమైన మరియు ప్రియమైన స్థితిలో ఉండేవారో, అలా పిల్లలైన మీరు కూడా ఆ శ్రేష్ఠ స్థితిలో స్థితులై ఉండే అభ్యాసము చేస్తూ ఉండండి, అప్పుడు కర్మలు చేస్తూ కూడా విశేషముగా శాంతి యొక్క శక్తిని అనుభవము చేస్తూ ఉంటారు, ఈ అభ్యాసముతోనే బాబా సమానముగా సంపన్నముగా మరియు సంపూర్ణముగా అవుతారు.

"మధురమైన పిల్లలూ - మధురమైన తండ్రిని మరియు మధురమైన రాజధానిని స్మృతి చేసినట్లయితే చాలా-చాలా మధురముగా తయారవుతారు"

ప్రశ్న:- పిల్లలైన మీరు ఏ పురుషార్థము చేసి మనుష్యుల నుండి దేవతలుగా తయారవుతారు?

జవాబు:- మీరు ఇప్పుడు జ్ఞాన మానస సరోవరములో మునకలు వేసి జ్ఞాన ఫరిశ్తాలుగా అవుతారు, జ్ఞాన స్నానముతో మీ గుణము మారుతూ ఉంటుంది. ఏవైతే అవగుణాలు ఉన్నాయో, అవి తొలగుతూ ఉంటాయి. తండ్రిని మరియు విష్ణుపురిని స్మృతి చేసి మీరు పావన దేవతలుగా తయారవుతారు. దేవతలలో 'పవిత్రత' యొక్క ఆకర్షణయే ఉంటుంది. దీని కారణముగానే మనుష్యులు దేవతల మందిరాలకు ఆకర్షించబడి దూరదూరాల నుండి వెళ్తారు.

పాట:- మా తీర్థము అతీతమైనది...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. మధురముగా తయారయ్యేందుకు మధురమైన తండ్రిని చాలా ప్రేమగా స్మృతి చేయండి. సత్యమైన తండ్రితో సత్యముగా ఉండాలి. ఒక్క తండ్రి యొక్క శ్రేష్ఠ మతముపై నడవాలి.
2. పురుషార్థము చేసి సంపూర్ణముగా తయారవ్వాలి. భారత్‌ను పావనముగా తయారుచేసే సేవను చేయాలి. ఏ విషయములోనూ సంశయము రానివ్వకూడదు.

వరదానము:- జ్ఞాన స్వరూప ఆత్మగా అయి జ్ఞాన సాగరునిలో మరియు జ్ఞానములో ఇమిడిపోయే సర్వ ప్రాప్తి స్వరూప భవ

జ్ఞానయుక్త ఆత్మలు సదా జ్ఞాన సాగరునిలో మరియు జ్ఞానములో ఇమిడి ఉంటారు, సర్వ ప్రాప్తి స్వరూపులుగా ఉన్న కారణముగా వారికి ఇచ్ఛా మాత్రమ్ అవిద్య స్థితి స్వతహాగా ఉంటుంది. అంశమాత్రమైనా సరే ఏవైనా స్వభావ-సంస్కారాలకు ఆధీనులుగా ఉన్నవారిని, పేరు-ప్రతిష్టలు కావాలని కోరుకునేవారిని, ఎందుకు-ఏమిటి అనే ప్రశ్నలతో ఆర్తనాదాలు చేసేవారిని, పిలిచేవారిని, లోపల ఒక రూపము బయట మరొక రూపములో ఉండేవారిని జ్ఞాన స్వరూప ఆత్మలని అనలేరు.

స్లోగన్:- ఈ జీవితములో అతీంద్రియ సుఖాన్ని మరియు ఆనందాన్ని అనుభవం చేసేవారే సహజయోగులు.

<u>అవ్యక్త ప్రేరణలు</u>

<u>బ్రహ్మాబాబా సమానముగా సంపన్న మరియు సంపూర్ణ స్థితిని అనుభవము చేయండి</u>

బ్రాహ్మణ జీవితము యొక్క లక్ష్యము - బ్రహ్మాబాబా సమానముగా సంపన్నముగా మరియు కర్మాతీతముగా అవ్వటము. ఈ లక్ష్యాన్ని ప్రాప్తి చేసుకునేందుకై విశేషముగా సర్దుబాటు శక్తిని, ఇముడ్చుకునే శక్తిని స్వయంలో ధారణ చేయండి. కర్మబంధన ఆత్మలు ఎక్కడ ఉంటే అక్కడే కార్యము చేయగలరు కానీ కర్మాతీత ఆత్మలు ఒకే సమయములో నలువైపులా సేవా పాత్రను పోషించగలరు ఎందుకంటే వారు కర్మాతీతులు. వారి స్పీడ్ చాలా వేగవంతముగా ఉంటుంది, సెకండులో ఎక్కడికి కావాలంటే అక్కడికి చేరుకోగలరు.

27-11-26 ప్రాతఃమురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - భారత్ అందరి యొక్క తీర్థ స్థానము, అందుకే అన్ని ధర్మాల వారికి తీర్థ స్థానమైన భారత్ యొక్క మహిమను వినిపించండి, అందరికీ సందేశాన్ని ఇవ్వండి"

ప్రశ్న:- ఏ పురుషార్థముతో మీ అంత మతి సో గతి జరుగుతుంది? నిద్రాజీతులుగా అవుతారు?

జవాబు:- రాత్రివేళ నిద్రించే ముందు తండ్రిని మరియు వారసత్వాన్ని స్మృతి చేయండి, స్వదర్శన చక్రాన్ని తిప్పుతూ ఉండండి. నిద్ర వచ్చినప్పుడు నిద్రపోండి, అప్పుడు అంత మతి సో గతి జరుగుతుంది (అంతిమ సమయంలో ఎటువంటి ఆలోచనలతో చనిపోతారో, అటువంటి జన్మ లభిస్తుంది). ఉదయము లేచినప్పుడు అవే పాయింట్లు గుర్తుకొస్తూ ఉంటాయి. ఇలా అభ్యాసము చేస్తూ మీరు నిద్రను జయించేవారిగా అవుతారు. ఎవరైతే చేస్తారో, వారు పొందుతారు. చేసేవారి నడవడిక ప్రసిద్ధమవుతూ ఉంటుంది.

పాట:- ఎవరైతే ప్రియునితో ఉంటారో...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. శరీరాన్ని బాగా ఉంచుకునేందుకు జ్ఞాన-యోగాలను ధారణ చేయాలి. ఏ వస్తువు పట్ల లోభము పెట్టుకోకూడదు. ఈ జ్ఞాన-యోగాలతో అలంకరించుకోవాలి, స్థూలమైన అలంకరణతో కాదు.
2. ఒక ఘడియ, అర్ధ ఘడియ చదువును తప్పకుండా చదువుకోవాలి. జ్ఞాన-యోగాలలో రేస్ చేయాలి.

వరదానము:- సంగమయుగము యొక్క శ్రేష్ఠమైన చిత్రాన్ని ఎదురుగా పెట్టుకొని భవిష్యత్తును దర్శనము చేసుకునే త్రికాలదర్శి భవ

భవిష్యత్తు కన్నా ముందే సర్వ ప్రాప్తులను అనుభవాన్ని సంగమయుగ బ్రాహ్మణులైన మీరు చేస్తారు. ఇప్పుడు మీరు డబల్ కిరీటధారులుగా, సింహాసనాధికారులుగా, తిలకధారులుగా, సర్వ అధికారీ మూర్తులుగా అవుతారు. భవిష్యత్తులో బంగారు స్పూన్ ఉంటుంది కానీ ఇప్పుడు వజ్ర సమానంగా అవుతారు. జీవితము వజ్రము వలె అయిపోతుంది. అక్కడ బంగారము, వజ్రాల ఊయలలో ఊగుతారు, ఇక్కడ బాప్‌దాదా ఒడిలో, అతీంద్రియ సుఖమనే ఊయలలో ఊగుతారు. త్రికాలదర్శులుగా అయి వర్తమానము మరియు భవిష్యత్తు యొక్క శ్రేష్ఠమైన చిత్రాలను చూస్తూ సర్వ ప్రాప్తులను అనుభవము చేయండి.

స్లోగన్:- కర్మ మరియు యోగముల బ్యాలన్స్ పరమాత్మ ఆశీర్వాదాలకు అధికారులుగా చేస్తుంది.

<u>అవ్యక్త ప్రేరణలు</u>

<u>బ్రహ్మాబాబా సమానముగా సంపన్న మరియు సంపూర్ణ స్థితిని అనుభవము చేయండి</u>

బ్రాహ్మణులు ప్రతి ఒక్కరూ బాబా సమానముగా చైతన్య చిత్రముగా అవ్వండి, లైట్ మరియు మైట్‌హౌస్‌ల సజీవ ప్రదర్శకులుగా అవ్వండి. సంకల్ప శక్తి యొక్క, సైలెన్స్ యొక్క భాషణను తయారుచేసుకోండి మరియు కర్మాతీత స్టేజ్‌పై వరదానీ మూర్తులు అన్న పాత్రను పోషించండి, అప్పుడు సంపూర్ణత సమీపముగా వస్తుంది. అప్పుడు సెకండు కంటే కూడా త్వరగా ఎక్కడైతే కర్తవ్యము చేయించాల్సి ఉంటుందో, అక్కడికి వైర్‌లెస్ ద్వారా డైరెక్షన్ ఇవ్వగలరు. కర్మాతీత స్టేజ్ యొక్క ఆధారముతో సంకల్పము చేసిన వెంటనే ఎక్కడికి కావాలంటే అక్కడికి ఆ సంకల్పము సెకండులో చేరిపోతుంది.

28-11-26 ప్రాతఃమురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - అందరికీ ఒక్క తండ్రి పరిచయాన్నే ఇవ్వండి, ఒక్క తండ్రితోనే ఇచ్చి-పుచ్చుకోవడాలను చేయండి, తండ్రికి మాత్రమే మీ సత్యమైన లెక్కాపత్రాన్ని ఇవ్వండి"

ప్రశ్న:- పిల్లల ద్వారా ఇప్పటికీ అనేక రకాల పొరపాట్లు జరుగుతూ ఉంటాయి, దానికి కారణమేమిటి?

జవాబు:- ముఖ్యమైన కారణము - యోగంలో చాలా కచ్చాగా ఉన్నారు. తండ్రి స్మృతిలో ఉన్నట్లయితే ఎప్పుడూ ఎలాంటి చెడు కర్మ జరగదు. నామ-రూపాలలో చిక్కుకున్నట్లయితే యోగము కుదరదు. మీరు పతితం నుండి పావనంగా అవ్వాలి అన్న తపనలో ఉండండి. నిరంతరం శివబాబా స్మృతిలో ఉండండి, మీకు పరస్పరంలో దైహిక ప్రేమ ఉండకూడదు.

పాట:- దీపపు పురుగులు ఎందుకు కాలిపోలేదు...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. జ్ఞానంతో పాటు తమ భవిష్యత్తును తయారుచేసుకునే యుక్తిని కూడా నేర్చుకోవాలి. ఒక్క తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకోవాలి. ఏ దేహధారి వెనుక వెళ్ళి దురదృష్టవంతులుగా అవ్వకూడదు.
2. పరస్పరంలో ఏ విషయము కారణంగానైనా తండ్రి సేవను విడిచిపెట్టకూడదు. ఉదయాన్నే లేచి మీతో మీరు మాట్లాడుకోవాలి. స్మృతి చేసే శ్రమ చేయాలి.

వరదానము:- తమ శ్రేష్ఠ ధారణల కొరకు త్యాగంలో భాగ్యాన్ని అనుభవము చేసే సత్యమైన త్యాగీ భవ

బ్రాహ్మణుల శ్రేష్ఠమైన ధారణ సంపూర్ణ పవిత్రత. ఈ ధారణ కోసమే - ప్రాణం పోయినా ధర్మం పోకూడదు అనే గాయనముంది. ఏ రకమైన పరిస్థితిలోనైనా తమ ఈ ధారణ కోసము ఏది త్యాగము చేయవలసి వచ్చినా, సహనము చేయవలసి వచ్చినా, ఎదుర్కోవలసి వచ్చినా, సాహసము చేయవలసి వచ్చినా సరే సంతోషముగా చేయండి - ఇందులో త్యాగాన్ని త్యాగముగా భావించకుండా భాగ్యము యొక్క అనుభవము చేయండి, అప్పుడు సత్యమైన త్యాగులు అని అంటారు. ఇటువంటి ధారణ కలవారే సత్యమైన బ్రాహ్మణులుగా పిలవబడతారు.

స్లోగన్:- సర్వశక్తులను తమ ఆర్డర్‌లో ఉంచుకునేవారే మాస్టర్ సర్వ శక్తివంతులు.

<u>అవ్యక్త ప్రేరణలు</u>

<u>బ్రహ్మాబాబా సమానముగా సంపన్న మరియు సంపూర్ణ స్థితిని అనుభవము చేయండి</u>

ఎలా అయితే సాకారములో చూసారు కదా, చివరి సంపన్నమైన మరియు కర్మాతీత స్టేజ్ యొక్క పాత్ర కేవలం బ్లెస్సింగ్స్ (ఆశీర్వాదాలు) ఇచ్చేదిగానే ఉండినది. బ్యాలెన్స్ యొక్క విశేషత కూడా ఉండినది మరియు బ్లెస్సింగ్స్ యొక్క అద్భుతము కూడా ఉండినది. అలా ఫాలో ఫాదర్. సహజమైన మరియు శక్తిశాలి సేవ ఇదే. ఇప్పుడు విశేష ఆత్మల పాత్ర - ఆశీర్వాదాలు ఇవ్వటము. నయనాల ద్వారానైనా ఇవ్వండి, మస్తకమణి ద్వారానైనా ఇవ్వండి. కర్మ చేస్తూ కూడా కర్మ బంధనాల నుండి సదా అతీతముగా ఉండండి. ఎప్పుడూ కూడా కర్మలకు వశీభూతులవ్వకూడదు, కర్మేంద్రియాల ద్వారా ప్రతి కర్మను చేస్తూ అధికారీతనపు నషాలో ఉండండి, ఇదే సంపూర్ణత యొక్క స్టేజ్.

29-11-26 ప్రాతఃముర‌ళి ఓంశాంతి "అవ్యక్తబాప్‌దాదా" రివైజ్-30-11-2012 మధువనం

"సంతుష్టమణుల భాగ్యము - మనసు యొక్క పాట : పొందాల్సినది పొందేసాము"

- ❖ ఈ రోజు పిల్లల స్మృతి మరియు ప్రేమ బాప్‌దాదాను ఈ సాకార ప్రపంచంలోకి తమ ఆకర్షణతో పిలిపించాయి. పిల్లలు ప్రతి ఒక్కరి భాగ్యాన్ని మరియు ప్రాప్తిని చూసి మిలనాన్ని జరుపుకుంటున్నారు.
- ❖ పిల్లలు ప్రతి ఒక్కరి ముఖములో మెరుస్తున్న భాగ్యము కనిపిస్తుంది. మస్తకంలో లైట్ యొక్క ప్రాప్తి మెరుస్తుంది. హస్తములో జ్ఞానము యొక్క భాండాగారము కనిపిస్తుంది. హృదయములో హృదయాభిరాముడు కనిపిస్తున్నారు. పాదాలలో అడుగులలో పదమాలు కనిపిస్తున్నాయి.
- ❖ నలువైపులా ఉన్న పిల్లలందరూ సంతుష్ట స్వరూపులుగా కనిపిస్తున్నారు. ఇటువంటి మెరుస్తున్న ముఖాలను చూసి ఇతర ఆత్మలు కూడా 'వీరికి ఏమి లభించింది!' అని ఆలోచిస్తారు. అప్పుడు మీరు ఏమని జవాబు ఇస్తారు? పొందాల్సినది పొందేసాము...
- ❖ ఇప్పుడు ప్రతి ఒక్కరూ ఇలా భావించండి - నేను ఈ అనంతమైన కార్యం కోసం, కేవలం స్వయము కోసం కాదు, స్వయంతోపాటు సేవ కోసం కూడా నిమిత్తంగా ఉన్నాను. ఇప్పుడు ఇటువంటి అద్భుతాన్ని చేసి చూపించండి, ప్రపంచంలో అలజడి ఉంది మరియు ఆ అలజడిని అచలంగా చేసేందుకు నిమిత్తులు మీరు.

వరదానము:- సదా తోడు యొక్క అనుభవము ద్వారా శ్రమ అంటే ఏమిటో తెలియని అతీంద్రియ సుఖము మరియు ఆనంద స్వరూప భవ

ఏ విధంగా బిడ్డ ఒకవేళ తండ్రి ఒడిలో ఉన్నట్లయితే తనకి అలసట అనిపించదు. తన కాళ్ళతో నడిచినట్లయితే అలసిపోతాడు, ఏడుస్తాడు కూడా. ఇక్కడ కూడా పిల్లలైన మీరు తండ్రి ఒడిలో కూర్చుని నడుస్తున్నారు. ఏ మాత్రము శ్రమ కానీ కష్టము కానీ అనుభవమవ్వదు. సంగమయుగములో ఎవరైతే ఈ విధంగా సదా తోడుగా ఉండే ఆత్మలు ఉన్నారో, వారికి శ్రమ అంటే ఏమిటో తెలియదు. పురుషార్థము కూడా ఒక న్యాచురల్ కర్మగా ఉంటుంది, అందుకే సదా అతీంద్రియ సుఖము మరియు ఆనంద స్వరూపులుగా స్వతహాగా అవుతారు.

స్లోగన్:- ఆత్మిక గులాబీలుగా అయ్యి తమ ఆత్మిక వృత్తి ద్వారా వాయుమండలంలో ఆత్మికత యొక్క సుగంధాన్ని వ్యాపింపజేయండి.

<u>అవ్యక్త ప్రేరణలు</u>

<u>బ్రహ్మాబాబా సమానముగా సంపన్న మరియు సంపూర్ణ స్థితిని అనుభవము చేయండి</u>

బ్రహ్మాబాబా సదా అశరీరి స్థితిలో ఉంటూ, శరీరాన్ని ఆధారముగా చేసుకుని కర్మలు చేసేవారు మరియు తర్వాత అతీతముగా అయిపోయేవారు. ఈ అభ్యాసము ద్వారానే వారు కర్మాతీతులుగా అయ్యారు. పిల్లలైన మీరు కూడా కర్మలు చేస్తూ ఎలా అనుభవము చేయండి అంటే - వస్త్రాన్ని ధరించి కార్యము చేయడము, కార్యము పూర్తి అయిపోయిన తర్వాత వస్త్రము నుండి అతీతమైపోవడము. శరీరము మరియు ఆత్మ, ఈ రెండింటి అతీతత్వము నడుస్తూ-తిరుగుతూ కూడా అనుభవమవ్వాలి.